కనులలోన కలుగు కాంతియే దేవుడు
పిలుపులోన కలుగు ప్రియము నతడె
మేధ వున్నదంచు మిరకు దైవాజ్ఞ
కాలద్రోయ జూచు కుటిలు నెపుడు.
ఆత్మ శుద్ధి లేని అవని చదువులందు
క్రోధ మత్సరములు కూడియుండు
చీకటింటి లోన చేరును గబ్బిలాలు
ఉన్నమాట తెలుపుచున్న మాట

విద్యార్థులారా! విద్యార్థినులారా! విద్యాబోధకులారా! విద్యాభిమానులారా!

జీవితములో మానవుడు సంకల్పించుకొన్నదానిని సాధించవలెనన్న అచంచల దీక్ష అత్యవసరము. చంచల మనస్సుగల మానవుడు యే కార్యమును కడపటికి సాధించలేడు. అచంచల మనస్సు, అవిరళ కృషి, దీక్ష విద్యార్థులకు ప్రధానమైన సూత్రములు. బాల బాలికలు బంగారువంటి భవిష్యత్తును తీర్చిదిద్దుకొనవలెనన్న, గౌరవ మర్యాదలను కాపాడుకొనవలెనన్న, నిర్విరామ కృషి, అచంచల దీక్ష సాధించుటకు ప్రయత్నించవలెను. జీవితములో వివిధ పరిధుల మధ్య సామరస్యము, సమన్వయము, సంరక్షించుకోటమే విద్యార్థుల యొక్క ప్రధాన కర్తవ్యము. సామరస్య సమన్వయములు వుండినప్పుడే మానవత్వము అర్థవంత మవుతుంది. విభేదములు విస్మరించి, సామరస్య సమన్వయములు సాధించినవాడే సరైన మానవుడు. విశాలమైన యీ దేశమునందు ప్రతి మానవునకు యిందులో ప్రధానమైన అధికారము వున్నది. ప్రతి పౌరుడు యీ జగత్తునందు ఒక సామాజిక వ్యక్తిత్వము కలిగినటువంటివాడే. ఈ ప్రపంచమే ఒక సమూహమైన కుటుంబము. ఇందులో మమత్వమును, సమత్వమును సాధించినవాడే విద్యార్థి. ఈ సామరస్య సమన్వయములు క్రీడలయందు, వ్యాయామమందు కొట్టవచ్చినట్లు కనిపించుచున్నవి.

వ్యాయామము చేతను, క్రీడల చేతను దేహము పుష్టి పవిత్రమైన మానవత్వము ఆరోగ్యము కూడను సాధించుటకు యనేక అవకాశములు వుంటున్నవి. మానవుడు కేవలము స్థూలమైన స్వరూపమే కాదు. దీనికి సూక్ష్మస్వరూపము మరొకటి వున్నది. అదే మనస్సు. మానసిక పవిత్రతను, చారిత్రక దివ్యత్వాన్ని హృదయ నిర్మలత్వాన్ని సాధించుటయే మానసిక పవిత్రత. శారీర మానసిక పరిశుద్ధమైన, పవిత్రమైన నిర్మల నిశ్చల నిస్వార్థమైన స్వరూపము ధరించినప్పుడే మానవుడు శాంతి భద్రతలను చేకూర్చుకోగలడు. కనుక మానవుడు శారీరక పుష్టిని మానసిక పవిత్రతను అత్యవసరముగా సాధించవలసిన బాధ్యత. విద్యార్థి

తనయొక్క క్రీడల యందు వున్నతమైన బహుమతిని, వున్నతమైన స్థానమును సాధించవలెనని యే దీక్ష, యే ప్రతిజ్ఞ, యే ప్రజ్ఞను అవలంబించునో అదే దీక్ష శ్రద్ధ ప్రతిజ్ఞ అన్నిరంగముల యందు కూడను చేకూర్చుకో వలసి వస్తుంది.

ఇందులో నైతిక ఆధ్యాత్మిక రంగములయందు అత్యవసరముగా సాధించవలసినది యీ యొక్క ప్రతిజ్ఞ నిర్మలత్వము. ప్రపంచములో యే చిన్న వుపకారమునకు మానవుడు అనేక విధములైన కృతజ్ఞతలను యిచ్చుకుంటున్నాడు. ఇన్ని విధములుగా జీవితమునకు ఆధారమై, అన్ని విధముల సంరక్షించుటకు సహాయమై వుండిన పంచభూతముల యొక్క తత్వాన్ని అనుగ్రహించిన పరమాత్మకు మనము కృతజ్ఞతను చూపనక్కరలేదా? త్రాగే నీరు, పీల్చే గాలి వుండే భూమి అనేక విధములుగా జీవితానికి అనుకూలించే జీవిత సమస్యలు కూడను భగవంతుని వరప్రసాదములే. ఎన్ని పంపుసెట్లు పెట్టి పని చేసినప్పటికిని ఒక్క కుంభ వర్షమునకు సాటి చేకూరకలదా? ఎన్ని విధములైన విసినకర్రలతో విసురుకున్నప్పటికిని మలయమారుతమునకు సాటి రాగలదా? ఎంత powerful bulb మనము వేసుకున్నప్పటికి సూర్యప్రకాశమునకు దీటు కాకలదా? లోకానికి ప్రకాశము అందించే సూర్యచంద్రాదులు, సర్వజీవులకు ప్రాణము కల్పించే, గాలి వానలు కురిపించే దైవత్వమును యీనాడు మనము విస్మరించి అల్పమైన సుఖములను విశ్వసించి మానవత్వము కేవలము నిరర్ధకము గావించుకోటానికి ప్రయత్నిస్తున్నాము.

ప్రాచీనకాలమునుండి అనేక మంది మహనీయులు అనేక భక్తి శ్రద్ధల చేత భగవంతుని ఆరాధించటము కృతజ్ఞత చిహ్నమే కాని దీనికే భక్తి అని పేరు వచ్చింది. ఇది నవ విధ మార్గములందు ప్రపంచమునందు ఆవరించి వుంటున్నది.

శ్రవణం కీర్తనం విష్ణోస్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనమ్.

శ్రవణం.. కేవలము శ్రవణము చేతనే దివ్యత్వాన్ని ఆత్మతత్వముగా విశ్వసించి దైవత్వములో లీనము గావించుకున్నట్టి పవిత్రమైన వ్యక్తి భారత చక్రవర్తి పరీక్షిన్మహారాజు. సర్వకాల సర్వావస్థల యందు, మానవత్వము అనుగ్రహించి, జంతూనాం నరజన్మ దుర్లభమ్ మానవ జన్మము అత్యుత్కృష్టమైనదని, జీవితాన్ని చాటౌనిమిత్తమై నారదుడు నిరంతరము గానము గావించుచూ కీర్తన చేత తనయొక్క కృతజ్ఞత చెల్లించుకున్నాడు. బాలుడై, దివ్యప్రకాశమును అందుకొన్న అనుగ్రహపాత్రుడై వుండిన ప్రహ్లాదుడు నిరంతరము, సర్వకాల సర్వావస్థల యందును ఓం హరి ఓం హరి అనే నామస్మరణ చేతనే తనయొక్క కృతజ్ఞతను భగవంతునికి చూపించుకున్నాడు. మరికొంత మంది పాదసేవ ద్వారా దివ్యమైన దివ్యత్వమునకు సేవలు సలిపి తమ యొక్క కృతజ్ఞతను చెల్లించుకున్నారు. అక్రూరుడు వందనం చేత తన కృతజ్ఞతను అందించుకున్నాడు. పృథ్విరాజు అర్చనం చేత తన కృతజ్ఞతను అందించుకున్నాడు. సేవల చేత హనుమంతుడు కూడను రామచంద్రునకు తనయొక్క కృతజ్ఞతను తెలుపుకున్నాడు. స్నేహము చేత అర్జునుడు కృష్ణునకు తనయొక్క కృతజ్ఞతను అందించుకున్నాడు.

714018903

ఆత్మార్పణ చేత బలి చక్రవర్తి తన యొక్క కృతజ్ఞతను భగవంతునికి అందించుకున్నాడు. ఈనాటి సమస్త సాధనలు కూడను భగవంతుడు అనుగ్రహించిన మనకు భగవంతుడు ప్రసాదించిన మంచికి, సుఖమునకు, శాంతికి, సంతోషమునకు కృతజ్ఞత అందించుకోటమే భక్తుని యొక్క ప్రధాన కర్తవ్యమని దీనినే భక్తి అనే పేరుతో జగత్ వ్యాప్తి గావించుకుంటూ వచ్చింది. కొన్నికొన్ని సందర్భములయందు దివ్యమైన భావములు కలిగినప్పటికి వారికి కొన్ని సమయములందు పతనము ఏర్పడుతూ వుంటుంది. దీనస్థితి సంభవిస్తూ వుంటుంది. కాని అది తాత్కాలికమే. తమ జీవితములో తిరిగి కోలుకొనుటకు గాని, వున్నతస్థాయి అందుకొనుటకు గాని అవకాశము వుంటున్నది.

వ్యక్తిగతంగా కాని, సామాజికముగా కాని శరీర ఆరోగ్యపుష్టితో బాటు సద్గుణములు కూడను పోషించుకోవాలి. కర్మశూరుడే యీ జగత్తునందు ప్రకాశించగలడు. కనుక మన విద్యతో బాటు గుణములు కూడను అభివృద్ధిగావించుకోటము విద్యార్థుల యొక్క ప్రధాన కర్తవ్యము. ఒక బంతి వుంటుంటాది. అది క్రింద వేస్తే తిరిగి పైకి ఎగురుతుంది. ఉత్తముడు, కృతజ్ఞత కలిగినవాడు జీవితము కూడను అంతే. ఏదో కొన్ని సమయములందు తాను హీనస్థితియందు క్రింద పడినప్పటికి తిరిగి కొంత కాలములో తాను పైకి రాగలడు. మట్టి ముద్ద క్రింద వేస్తే పైకి ఎగరదు. కృతజ్ఞత లేని మానవుడు, గుణములేని మానవుడు ఒక్కతూరి పతనమాయినా తిరిగి తాను పైకి రాలేడు. ఉన్నతస్థితి అందుకోలేడు. రావణ యుద్ధసమయమునందు తేజోవంతుడైన వ్యక్తి, బలశాలియైన వ్యక్తి, కాంతిలో కూడిన వ్యక్తి, క్రోధముతో కూడిన వ్యక్తి ప్రసన్నుడయ్యాడు. అతని తేజస్సును, అతని బలపరాక్రమములను చూచిన రాముడు విభీషణుని అడుగుతున్నాడు. ఆ మహనీయుడు ఎవ్వరని. విభీషణుడు రామా అతనే మీ విరోధియైన రావణుడు అన్నాడు. అహా యింత తేజోవంతుడు, యింత పరాక్రమవంతుడు, యింతటి బలవంతుడు అయిన యీ రావణునకు తుచ్ఛమైన బుద్ధి వుండటం చేతనే వాడు యింత నీచస్థితికి దిగిపోయాడు. లేకుండిన ముల్లోకాధిపతిగా తాను ప్రకాశించి వుండేవాడని ఆశ్చర్యపడ్డాడు రాముడు.

విద్యార్థులారా! మనకెంత భుజబలము, బుద్ధిబలము, విద్యాబలము విజ్ఞాన బలము వుండినప్పటికిని గుణబలమే లేకుండిన కేవలము యిది రాక్షస గుణముగానే రూపొందుతుంది. ఈ సర్వ బలములతో బాటు గుణబలము కూడను మనము చేర్చుకోవాలి. సాధించాలి. గుణశీలుడైన మానవుడు యీ జగత్తునందు సాధించలేనిది యేమాత్రము లేదు. మనకు జీవితములో అనేక కష్టదుఃఖములు వెంటాడుతూ వుంటాయి. నిందనిష్ఠూరములు కూడను మనలను వెంటాడుతూ వుంటాయి. ఈ అన్నింటిని తట్టుకొని నెట్టుకొని సాధించిన వ్యక్తి నిజమైన మానవుడు. ఆత్మవిశ్వాసమును, ఆత్మబలమును మనము అభివృద్ధిగావించుకోవాలి. ఆత్మబలహీనుడైనవానికి యే చిన్న కార్యము సాధించుటకు వీలు కాదు. ఒక పవిత్రమైన ఆదర్శమైన జీవితమును మనము అందించవలెనన్న దివ్యమైన

భవ్యమైన భావాలు మన హృదయము లోపల అభివృద్ధి గావించుకోవాలి. ఆదర్శమునకు విద్య ప్రధానము కాదు. మానవ జీవితమును పోషించుకొనే నిమిత్తము విద్య అవసరమేగాని ఆదర్శవంతమైన మానవత్వాన్ని నిరూపించవలెనన్నను, ప్రకటించవలెనన్నను మనము గుణశీలురు కావాలి. జీవనోపాధి నిమిత్తమై ఆచరించేవి విద్యలు జీవిత పరమావధి నిమిత్తమై ఆచరించేవి గుణములు. సుగుణములతో బాటు విద్య, విద్యతో బాటు సుగుణములు వున్నప్పుడే negative positive చేరినట్లుగా యీ రెండింటి యొక్క ఐకమత్యము చేత ఆనందము మనకు ప్రాప్తిస్తుంది. ఎలాంటి కార్యము నైనను సాధించవచ్చును.

దైవ విశ్వాసము, కార్యదీక్ష యీ రెండు విద్యార్థులకు అత్యవసరము. మీకు తెలుసు. థామస్ ఆల్వా ఎడిసన్. ఇతను అమెరికా దేశములోపల 1847వ సంవత్సరములో ఫిబ్రవరి 11వ తేదీన ఓహాయొ అనే రాష్ట్రములోపల మెలోర్ అనే గ్రామములో పుట్టాడు. ఇతను తల్లితండ్రుల దగ్గర అనేకవిధములైన శిక్షను అనుభవించి కూడను అక్షరశూన్యుడై పోయినప్పటికి దైవ విశ్వాసము చేతను, కార్యదీక్ష చేతను అనేక విధములైన, ఆశ్చర్యకరమైన శక్తులను సాధిస్తూ వచ్చాడు. అతను తొమ్మిదవ సంవత్సరమునందే అనేకవిధములైన పరిశీలనకు పాల్గొన్నాడు. తల్లితండ్రులు విద్యలు చెప్పించే నిమిత్తమై అనేకవిధములుగా శ్రమపడ్డారుగాని ఫలితము లేకపోయింది. స్కూలుకు వెళ్ళేవాడు కాదు. ఏదో ఆటవస్తువులు తన చేతిలో పట్టుకొని ఒక మూలను కూర్చొని అన్నీ విప్పటము మరల తిరిగి చేర్చటము యీ విధమైన పరిశోధనలోపల నిమగ్నుడౌతూ వచ్చాడు. ఒకనాడు తల్లితండ్రులు కోపించినారని ప్రక్కయింటి ధాన్యాగారములో కొన్ని పరిశోధనలు ప్రారంభించాడు. ఆపరిశోధనలో కొంత ప్రమాదము జరిగింది. పెద్ద శబ్దము వచ్చి తద్వారా ఆ ధాన్యపు కొట్టంతా కాలిపోయింది. ఈ ప్రమాదమునకు థామస్ కారణమని గుర్తించి తండ్రి ఆపిల్లవాని చేతులు కాళ్ళు కట్టి బజారునకు యీడ్చుకొని వచ్చి బాగా కొట్టాడు. ఇంకపైన యీ విధమైన పరిశోధనలు చేయకూడదని చెప్పి ప్రతిజ్ఞ చేయమని కోరాడు. కాని జవాబు చెప్పలేకపోయాడు. కాని తల్లి దగ్గరకు పోయి కాళ్ళు పట్టుకొని అమ్మా యీ పరిశోధనలు నేను చేయటానికి తండ్రి దగ్గర నుండి పర్మిషన్ అందించమన్నారు. మాతృమూర్తియైన తల్లి అతి జాలి చేత కుమారుని అభివృద్ధిని ఆశించి యీ పరిశోధనలకు అనుమతి యివ్వమని కోరింది భర్తను. భార్యయొక్క బలవంతము చేత తిరిగి పరిశోధనలకు అమోదించాడు తండ్రి. ఆనాటి నుండి తనయింటిలోపల యేదో ఒక పరిశోధనలు ప్రారంభించాడు. అక్కడ కూడను ఒక పెద్ద శబ్దము యేర్పడి నిప్పు మంటలు ప్రారంభమైనాయి. వారిది చాలా బీద కుటుంబము. వారికున్న సామానంతయు భస్మమైంది. దానితో తండ్రి మరింత వుగ్రుడయ్యాడు. అతనిని 11వ సంవత్సరములోపల యింటినుండి బయటకు పంపించాడు. ఆపిల్లవానికి మరొక ఆధారము లేదు. తన హృదయములోపల ఒక విధమైన ప్రతిజ్ఞ పెట్టుకున్నాడు.

714018905

పట్టినదేదియో పట్టినే పట్టితివి
పట్టువెళ్లెడు దాక అట్టెయుండు
కోరినదేదియో కోరనే కోరితివి
కోర్కె చెల్లెడు దాక కొలచియుండు
అడిగినదేదియో అడుగనే అడిగితి
అడిగినది ఇడు దాక విడువకుండు
తలచినదేదియో తలచనే తలచితి
తలపు తీరెడు దాక తరలకుండు.
పోరుపడలేక తానైన బ్రోవవలయు
ఒడలు తెలియక మీరైన అడుగవలయు
అంతియేగాని మధ్యలో ఆపివేసి
తిరిగి పోవుట నాయొక్క దీక్షకాదు

అన్నాడు. తల్లి తండ్రులకు దూరమై బజారులలో ఒక పిచ్చివానివలె వుంటూ వచ్చాడు పాపం థామస్. ఏదో వారిని వీరిని ఆశ్రయించి, అక్కడ లోకల్ ట్రైన్సు వుంటాయి, ఆ ట్రైన్ లోపల బ్రెడ్, బిస్కట్లు సప్లై చేసే చిన్న వుద్యోగము సంపాయించుకున్నాడు. ఆ ప్యాసింజర్సుకు అందించే సమయములో అందించటము తరువాత తానొక బాత్ రూమ్ లోకి పోవటము అక్కడ కూడను ఆ పరిశోధనలు ప్రారంభించాడు. ఈ పరిశోధనల ఫలితముగా బాత్ రూమ్ లో ఒక పెద్ద శబ్దము యేర్పడి అక్కడ మంటలు ప్రారంభమైనాయి. ఎన్ని విధములైన బాధలకు గురియైనప్పటికిని తన సంకల్పమును తాను విడువలేదు. గార్డు వచ్చి ఆ పిల్లవానిని రెండు చెవులు గట్టిగ పట్టి క్రిందికి నెట్టి వేశాడు. చెవులు దెబ్బతిని వినటం కోల్పోయినాడు. చాలా విచారముతో ఆ రైల్వే లైను పక్కలో నడచుకుంటూ వెడుతున్నాడు పాపం. తలయెత్తి చూచేటప్పటికి ఒక భయంకరమైన దృశ్యము కనుపించింది అతనికి. వెనుకవైపున ఒక ట్రైను వేగంగా వస్తున్నాది. ఒక చిన్న పిల్లవాడు ఆ ట్రైనుపైన నడుస్తూ పోతున్నాడు. కొన్ని క్షణముల లోపల ఆ పిల్లవానికి సంభవించే ప్రమాదాన్ని పసిగట్టి ఈ పిల్లవాడు గట్టిగ పట్టి అతనిని ప్రక్కకు లాగాడు. ఈ వుపకార ఫలితముగా ఆకర్షింపబడిన పిల్లవాని తల్లితండ్రులు థామస్ ను యింటికి పిల్చి చక్కగా భోజనము పెట్టి నాయనా నీ పరిస్థితి యేమిటని స్థితిగతులను చక్కగా విచారించారు. తన యొక్క పరిశోధనలు తనయింటి యొక్క దుస్థితి వున్నది వున్నట్టుగా సత్యాన్ని చెప్పాడు. ఆ యజమాని యొక్క సహాయముచేత టెలిగ్రాఫ్ కంపెనీ లోపల ఒక చిన్న పని కల్పించాడు. అక్కడ నుండి ప్రారంభమైంది. ఈ విధముగా ప్రారంభమవుతూ జగత్తుకు ఈ వెలుతురును అందించే బల్బును కనిపెట్టిన థామస్. గ్రామఫోను కని పెట్టినవాడు ఈ థామస్. రక్షక సంబంధమైన యంత్రములనంతా కనిపెట్టినది థామస్. అక్షర శ్రీకారము లేని ఈ థామస్ ఈ అనంతమైన జగత్తుకు ఈ ప్రకాశమును అందించాడు.

714018906

దీనికి చదువేనా కారణము. కాదు. పట్టుదల, సుజ్ఞానము, తన యొక్క గుణశీలము యివే మూల కారణము. కనుక విద్యతో బాటు మనయందు పవిత్రమైన గుణములను అభివృద్ధిగావించుకోవాలి. మనలయొక్క చిత్తమును అరికట్టటానికి సత్సంగమును అభివృద్ధి చేసుకోవాలి. కనుక దుత్తమ పురుషులచేత మనము సరైన సంబంధము కల్పించుకున్నప్పుడే మానవత్వము దివ్యత్వమైన ఆత్మతత్వముగా రూపొందుతుంది. దీనినే భజగోవిందమనే దానియందు యనేకవిధమైన ఆదర్శసూత్రాలను అందిస్తూ వచ్చారు. మన చిత్తమును మనస్వాధీనమునందుంచుకొని మానసిక తత్వము కాంతవరకు అరికట్టటానికి సత్సంగము అత్యవసరము.

ఉత్తమ పురుషులతో సహవాసము చేసిన
చిత్తము నిలచును నిజమండి
మత్తుడవై మరి మోహము చెందిన
మొత్తును యముడిట నిజమండి.
హరిగోవిందా హరిగోవిందా
హరిగోవిందా అనరామండా.

మానవత్వములో వుండిన దానవత్వమును మనము ఆవిర్భవింప చేసుకోవాలంటే ఆనందమనే భావము చేత భగవంతుని స్మరించాలి. దైవమనగా మరొకప్రదేశమునందు లేడు. నీవే దైవము యొక్క ప్రతిబింబము. ఆ ప్రతిబింబము యొక్క ప్రతిధ్వనియే నీయొక్క పడుప్రతిధ్వని యొక్క చర్యతే నీయొక్క స్వధర్మము. కనుక అంతర్యామి యొక్క ఆనంద శబ్దమును నీవు ఆచరణయందుంచి నీయొక్క మానవత్వాన్ని దివ్యత్వముగా ఆదర్శవంతముగా నిరూపించుకోవాలి.

విద్యార్థులారా! విద్యార్థినులారా! మానవత్వములో మనయొక్క స్థితి భవిష్యత్తులో యెంతో ఆదర్శమును అందించేటువంటిది. మానవ జన్మము యెంతనో పుణ్యప్రపమైనది, పవిత్రమైనది, దివ్యమైనది, జీవించతగినది. ఈ విజ్ఞానము యొక్క ప్రభావము చేత మానవుడు కేవలము పక్షులవలె ఆకాశమందు సంచరించటము కూడా నేర్చుకున్నాడు. చేపలవలె అనంత సముద్రమునందు యీతాడి రక్షించుకోటము కూడా నేర్చుకున్నాడు. కాని దురదృష్ట వశాత్తు మానవుడు భూమిపైన నివశించే మానవునిగా జీవించటం నేర్చుకోలేదు. మానవుడు మానవుడుగా జీవించటం నేర్చుకోలేనప్పుడు యింక మానవత్వము సార్థకమేమిటి? మానవుడుగా జన్మించటం గొప్పతనము కాదు. మంచి మానవునిగా తీర్చిదిద్దుకోటమే గొప్పదనము. ఆదర్శవంతమైన మానవునిగా మనము నిరూపించుకోవాలి. మనలో సద్గుణములు ప్రకాశింప చేసుకోవాలి. కన్న తల్లి తండ్రులకు సత్కీర్తి తెప్పించాలి. మన జన్మ మనకు సరైన ధన్యతను చేకూర్చాలి. జన్మించిన దేశమునకు, జన్మమిచ్చిన తల్లికిని కృతజ్ఞతను మనము అందించాలి. ఇదే రామాయణమునందు అందించిన ధర్మసూత్రము. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి. నాతల్లి కంటె, నామాతృదేశము కంటె

స్వర్గము కూడను నాకు సరియైనది కాదు. దానికి మించినది నాతల్లి అన్నాడు. కనుకనే

ఇది నామాతృదేశము
ఇది నాప్రియమాతృభాష యిది నామతం
దెబ్బకొట్టి నుడువ నేరక
బ్రతికిన నడపీను గౌకడు వసుధమగలడా!

దేశాభిమానమనేది విద్యార్థులకు అత్యవసరము. ఈ దేశాభిమానమనే పేరుతో పరదేశమును మనము ద్వేషించరాదు. నీ దేశాన్ని నీవు విశ్వసించు. నీ దేశాన్ని నీవు కాపాడు. నీ దేశాన్ని నీవు సంరక్షించుకో. దేశమునకు అపకారము నీవు తలపెట్ట కూడదు. జాతి భ్రాంతిని తొలగించు. మతములోని మాలిన్యము తొలగించు. సర్వులు యేకమన్న జ్ఞానమును నింపుకో. అన్ని మతముల యేకత్వము ఒక్కటనేది విశ్వసించు. ఎల్ల లోకములు ఒక యిల్లు మాదిరి విశ్వసించు. ఇదియే విద్యార్థిలో వున్న సమత్వాన్ని మనము అభివృద్ధి గావించుకోవాలి. ఎవరిని మనము ద్వేషించరాదు ఎవరిని మనము హింసించరాదు. మన జీవితములో యే పని చేసినప్పటికిని Reaction Rebound, Reflection. తప్పదు.

విద్యార్థులారా! విద్యార్థినులారా! సత్యసాయి యినస్టిట్యూట్ నందు చేరిన మీరు ఆదర్శవంతమైన జీవితాన్ని, ప్రేమ తత్వాన్ని, దివ్యమైన ఆత్మతత్వాన్ని మీరు అనుభవించి ఆచరించి యితరులకు అందించి మీరు ఆనందిస్తారని నేను ఆశిస్తున్నాను. ఆనందమునకు ఆరోగ్యము అత్యవసరము. ఆరోగ్యమునకు ఆటలు ప్రధానము. మనము యీ ఆటలయందు సక్రమమైన మార్గమును అనుసరించి ఆటలయొక్క కీర్తిని కూడను మనము సంరక్షించాలి. కాలమును వ్యర్థము చేయరాదు. ఎందుకంటె కాలస్వరూపుడైన దైవమును కర్మల ద్వారా మనము ఆనందమును అనుభవించాలి. విద్యార్థులారా! అనేకమంది మీరు భాగవతము చదివే వుండవచ్చు. దుందుభి అనేవాని కథ వుంటున్నది అందులో. విద్యార్థి అయినవాడు నాలుగు ఐదు గంటల మధ్యన లేచి తన కాలకృత్యములు పూర్తి గావించుకొని తనయొక్క స్నానము పూర్తి గావించుకొని తమ చదువుల లోపల తాను మునగాలి. నాలుగు ఐదు గంటల మధ్యలేచి తన కాలకృత్యములు తీర్చుకొని స్నానమాచరించినవారు ఋషి స్నానము అని చెప్పింది భాగవతము. ఐదుకు ఆరుకు మధ్యలో స్నాన సంధ్యలు ఆచరించిన వారిని మానవ స్నానమన్నారు. ఏడు గంటల తరువాత ఆచరించిన స్నానానికి రాక్షస స్నానమన్నారు. ఈ దుంధుభి యేడు గంటల తరువాత స్నానమాచరించేవాడు. అనగా పవిత్రమైన బ్రహ్మ ముహూర్త కాలములో అపవిత్రము గావించేవాడు. కాలము దుర్వినియోగము గావించేవాడు దుంధుభి అని చెప్పారు.

ప్రశాంతమైన సమయములో, సుప్రభాతము జరుగుచున్న సమయములో కాలము అపవిత్రము గావించుకొని రగ్గును కప్పుకొని పడుకోటం సరైన పని కాదు. ఈ విధముగా కాలమును అపవిత్రము చేయటము చేత మనయొక్క కాంతి రశ్మిలు

714018908

క్షీణించి పోతాయి. మొట్టమొదట మతుత్రముగా కనుపించవచ్చు యీ కాలము. కాని అభ్యసిం
చుకొలది అది మనకు ఆనందాన్ని యిస్తుంది. నిదానముగా నిద్రనుండి లేచినవాడు సొంబే
రిగా రూపొందుతాడు. ఈ రక్తకణములన్ని అతి తీవ్రమైన దానితో జ్ఞాపకశక్తిని అందిస్తూ పోతు
టాయి. ఈ శరీరమునకు తగిన కృషిని మనము అందించాలి. అందువలననే కృషిసల్పినవాడు
ఋషి అవుతాడన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా మీరు మీ యొక్క కార్యక్రమముల లోపల యీ
యొక్క ఆటలయందు, పాటలయందు, చదువుయందు, సర్వకార్యములందు దేహమును
ధారుఢ్యవంతముగా రూపొందింప చేసుకోవాలి. ఆరోగ్యమే మహాభాగ్యము. ఆరోగ్యము లేని
వాడు దేనిని సాధించలేడు. ఈ ఆరోగ్యము నిమిత్తము, ఆనందము నిమిత్తము ఆటలు యేర్ప
డినవి; పాటలు యేర్పడినవి గాని వ్యాపార నిమిత్తమై యేర్పడినవి కాదు. ఈనాడు ఆటపాటలు
వ్యాపార రంగముగా రూపొందినాయి. మన యిన్‌స్టిట్యూట్ విద్యార్థులు తమ యొక్క దివ్య
మైన, తమ స్వశక్తిని, స్వప్రకాశమును, స్వయానందమును అందించుటకు యీ ఆటపాటల
యందు మీరు పాల్గొనాలి. కాని యీనాడు పెరుగుతూ పెరుగుతూ పోయే కాలది ఆటపాటలందు
మీరు కొంతవరకు దూరమై పోతున్నారు. కాని మన యిన్‌స్టిట్యూట్ లోపల తప్పనిసరిగా ఆటలలో
పాల్గొనాలి. స్వార్థ స్వప్రయోజనములు దూరము నెట్టాలి. సమత్వ భావము అభివృద్ధి పరచుకోవా
లి. మన మందరము సోదరులము, సోదరీమణులమనే దివ్యమైన సమత్వమును పెంచుకో
వాలి. ఒకరినొకరు ద్వేషించుకోకుండా తిరస్కరించుకోకుండా ప్రేమ ధర్మమే మనప్రధానమై
న సూత్రమని భావించి యీ ప్రేమను ప్రధానమైన లక్ష్యములో వుంచుకొని పోషించుకోవాలి.